# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 26, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## క్షేత్ర స్థాయి సర్వే ప్రారంభం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** జిల్లాలో గత సంవత్సరంలో పంటలు వేయని భూములకు సంబంధించి, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సర్వేను మంగళవారం నుండి ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల తో కలిసి, కూసుమంచి మండల కేంద్రం, కూసుమంచి క్లస్టర్ లో చేపడుతున్న సర్వే ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ భూముల సర్వే ను వ్యవసాయ విస్తరణ అధికారులు,



## ప్రజాతీర్పను గౌరవిస్తాం

- మోడీ మూడోసారి ప్రధాని అవడం భారతదేశంలోనే సంచలనం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన తాండ్ర వినోద రావు

5

## సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త


- పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలి
- దోమలకు అవకాశం ఇవ్వొద్దు
- ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి

3

## లోక్ సభలో ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్ :** ఖమ్మం ఎంపీగా గెలుపొందిన రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో మంగళ వారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో రెండో రోజున తెలంగాణ వారికి అవకాశం ఇవ్వగా.. ప్రమాణ స్వీకారం చేశారు. జై హింద్, జై తెలంగాణ, జై సంవిదాన్(రాజ్యాంగం) అంటూ ముగించి అలోచింపజేశారు.




# ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టులు కావటం లేదు

- సీతారామతో సింగరేణి నీరు అందించాలి
- సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలి
- కండిషన్ లేకుండా రుణమాఫీ చేయాలి-సీపీఐ(ఎం)




**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వాలు మారుతున్న సాగునీరు అందించే ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కారేపల్లి నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ఆయన కార్యకర్తలకు క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు పథకాల పేరుతో ప్రజలను మభ్యపుచ్చి అనంతరం ప్రాజెక్ట పక్కన పెట్టడం, పథకాలను అమలుపై కొర్రీలు పెట్టడం పాలకులకు పరిపాటయిందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో సింగరేణి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో సింగరేణి మండలం అంతా సాగునీరు అందించేలా ప్రాజెక్ట కాలువ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు కుటుంబానికి రూ. రెండు లక్షలంటూ కొర్రీలు పెట్టటం సరికాదన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను అధిగమించి వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు కౌలు రైతుతో సహా రైతు భరోసా ఇవ్వాలని కోరారు. దేశ రాజకీయ ఆర్థిక అంశాలపై ప్రతి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని కోరారు సోషల్ మీడియా గ్లోబల్ ప్రచార వరవడిలో చిక్కుకోకుండా సమాజ చైతన్యంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్, దాసరి మల్లయ్య, బాగా వెంకట అప్పారావు, పండగ కొండయ్య, యనమనగండ్ల రవి, ముండ్ల ఏకాంబరం, కుర్సం శ్రీను, పొసిన్ని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయి సర్వే ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి..)

పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సంస్థ కు చెందిన అధికారులచే చేపట్టి , ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని అన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన సర్వే నెంబర్లతో ఇట్టి సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి...

- జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు





**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి:** కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వసతులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు మంగళవారం నాడు పరిశీలించడం జరిగింది మొదటిగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడి స్కూల్ కు కావలసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంతవరకు పరిష్కారానికి కృషి చేస్తా అని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల సమస్యలు ఏమైన ఉన్నాయ అని అడిగితెలుసు కున్నారు, ప్రయివేట్ స్కూల్కి దీటుగా విద్యార్థులు ఈ స్కూల్ లో జాయిన్ అవ్వడం చాల సంతోషంగా ఉంది అని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు వీర స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మాల మహానాడు ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులైన ప్రముఖ అడ్వకేట్ పల్ల రాజశేఖర్ మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతేటి వీరభద్రం లింగాల రవికుమార్‌ల అధ్యక్షతలో మాల మహానాడు ఖమ్మం నగర నిర్మాణ కమిటీ మంగళవారం ఖమ్మం నగరంలో గల భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు సమావేశ ఏర్పాటు చేసి ఖమ్మం నగర కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షుడిగా తురక నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా కొప్పుల లక్ష్మీ నరసింహారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా పేరం మల్లయ్య ప్రచార కార్యదర్శిగా దారా రాము ట్రెజరర్‌గా నామ యేసు రత్నం ఉపాధ్యక్షురాలుగా జక్కం స్వాతి బండ్ల జ్యోతి తలారి రాధాకృష్ణల తోపాటు మొత్తం ఎనిమిది మందిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శులుగా కొప్పుల రాము కందుల చిన్నప్పలతోపాటు ఎనిమిది మందిని సహాయ కార్యదర్శి లుగా ఎన్ను కోవటం జరిగింది ఈ సమావేశానికి 10 డివిజన్ల నుండి దాదాపు 60 మంది హాజరైనారు మాల మహానాడు నగర కమిటీ 21 మందితో నగర నిర్మాణ కమిటీ వేయడం జరిగింది. అనంతరం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సేవ రత్న అవార్డు గ్రహీత గౌరవ శ్రీ మోటపోతుల బాబురావు గారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజుల తోపాటు జిల్లా కోశాధికారి ఎజ్జు ఎలియా వర్కింగ్ ప్రెసిడెంట్ కామా ప్రభాకర్ దామల్ల వెంకటేశ్వర్లు ఎర్ర గంగాధర్ జిల్లా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు కోరివి భాస్కర్ కొప్పుల రామారావు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ చింతమా ల సుందర్రావు కర్నే రాములు మెట్టు నాగేశ్వరరావు కరాటే వేణు లతో పాటు అనేక మంది పాల్గొన్నారు.

# సిరిపురం ప్రాథమిక పాఠశాలలో పాత టీచర్లే కావాలని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర మండలం సిరిపురం ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో టీచర్స్ లేకపోవటంతో రోడ్డెక్కిన పేరెంట్స్. సిరిపురం లో రోడ్డు మీదకు వెళ్లే వాహనాలు ఆపి పాత టీచర్లుకావాలని విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చేయడం జరిగింది. పాత టీచర్ల వల్ల మా పిల్లలకు చాలా మేలు జరిగింది మాకు శివరామకృష్ణ సార్, సంధ్యారాణి టీచర్,సునీత టీచర్ వీరు ముగ్గురిని వేరే స్కూల్ కి ట్రాన్స్ఫర్ చేయడం వల్ల మాకు ఎంత ఇబ్బందికరం అనిపిస్తుంది. వీరి ముగ్గురిని మరలా సిరిపురం ప్రాథమిక పాఠశాలకు రావాలని ఎంతఓని ప్రతిమిలాడిన పట్టించుకోవడం లేదు దయచేసి ఈ విషయం పై విద్యాశాఖ అధికారులు స్పందించి మరల పాత టీచర్లే సిరిపురం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాంపురం సొసైటీ సభ్యులు పతంగి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని రాంపురం సొసైటీ సభ్యులు సీనియర్ రాజకీయ నాయకులు పతంగి సత్యనారాయణ మంగళవారం అనారోగ్యాలతో మృతి చెందారు, అకాల మరణంతో మృతి చెందిన పతంగి సత్యనారాయణకు మండలంలోని రాజకీయాల్లో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన మరణం ఏంతో బాధాకరమైన విషయమని వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని పలు రాజకీయ పార్టీల నాయకులు తెలిపారు...

# బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా 28న ధర్నా

- నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వచ్చే ఐదు సంవత్సరాల్లో భారత్ దేశాన్ని పూర్తి స్థాయిలో దివాళా తీసే విధంగా ముమ్మరంగా మోడీ ప్రయత్నం చేస్తున్నట్లు సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో నార్త్ రాష్ట్రాల్లో జనం ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారని, కేవలం సౌత్ రాష్ట్రాల్లో వచ్చిన ఓటింగ్ తో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేశారని, ప్రజలు ఇచ్చిన తీర్పు ను దృష్టిలో ఉంచుకుని సరియైన పరిపాలన చేయకపోతే తగిన బుద్ధి చెప్పడానికి ఈసారి రెడీగా వున్నారని పేర్కొన్నారు. మందిరం, మసీదు, చర్చి పేరుతో బీజేపీ నాటకాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను నాశనం చేసి అదానీ అంబానీ లకు ఇచ్చే పనిలో మోడీ బిజీగా ఉన్నారు అని ఆరోపించారు. తెలంగాణలో వున్న బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని, చేస్తామని చెబుతూనే, రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు తనదైన శైలిలో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. బొగ్గు గనులను సింగరేణి కి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న ఖమ్మం నగరంలో నిరసన కార్యక్రమం చేపడుతున్న ట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమి టీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్య ద్యర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిరియాల నారాయణ గుప్తా జయంతి వేడుకలు





**మదిర కెరటం న్యూస్ ప్రతినిధి:** శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో కీర్తిశేషులు మధిర గాంధీ బిరుదాంకితులు దేశభక్త, శ్రీ మిరియాల నారాయణ గుప్తా జయంతి వేడుకలు కళ్యాణ మండపంలో శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిర్యాల నారాయణ గుప్తా గారి విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ, కార్యదర్శినాళ్ళ శ్రీనివాసరావు, ఇరుకుళ్ళలక్ష్మి నరసింహారావు,మాధవరపు నాగేశ్వరరావు, మిర్యాల వెంకటరమణ గుప్తా, పుల్ల ఖండం చంద్రశేఖర్ , పుల్ల ఖండం సత్యనారాయణమూర్తి,పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, గుండెల ముత్తయ్య, చారు గుండ్ల నరసింహమూర్తి, కొల్లా శ్రీనివాసరావు, వంగవీటి రాజశేఖర్, కొత్త మాసు రామారావు,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- దోమలకు అవకాశం ఇవ్వొద్దు
- ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి



**ఖమ్మం బ్యూరో, జూన్ 25, కెరటం న్యూస్:** వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ మార్పులు సంభవించి, సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని, తీసుకునే ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. బాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ , దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ . వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు.

## ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటిన వైద్య సిబ్బంది





**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవా రం మండల కేంద్రంలోని ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. ఔషధ మొక్కలైన తులసి, రణపాల, నేల ఉసిరి వంటి మొక్కలతో పాటుగా పొడవుగా పెరిగే మొక్కలు ములగ, చింత, వెలగ, కరివేపాకు, జామ, నేరేడు వంటి వివిధ జాతుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పీ హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మనిష్ రెడ్డి మాట్లాడుతూ... మొక్కలు మనకు ప్రాణవాయువులే కాకుండా వివిధ రకాలుగా తోడ్పాటునందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వారి సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఎంటీఎస్ సత్యం, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, బిక్ష, ఏఎన్ఎంలు అరుణ, మంగ వేణి, ధనమ్మ, కమల,అనసూర్య, మీనా, ఎంఎల్ ఎచ్ పీ, మౌనిక, సంగీత, డిఈఓ సత్తిబాబు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డిఆర్ఎంను కలిసిన బీజేపీ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర రైల్వే స్టేషన్ కు వచ్చిన రైల్వే డివిజనల్ మేనేజర్ ను బీజేపీ నాయకులు కలసి మధిర రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలను తెలుసుకొన్నారు. మధిర ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న నవజీవన్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్, లక్నో ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మరియు కోవిడ్ సమయంలో మధిరలో హాల్టింగ్ తీసివేసిన ట్రైన్స్ కు నిలుపుదల చేసేలా చూడాలని,మధిరలో పాత రైల్వే గేట్ ప్రాంతంలో, అండర్ పాస్ నిర్మాణం పనులు మొదలు పెట్టి సకాలంలో పనులు పూర్తి చేయాలని డిఆర్ఎం ని కోరటం జరిగింది. ఎరుపాలెం లో శతవాహన ఎక్స్‌ప్రెస్ ఆపాలని అలాగే రైతులకు ఇబ్బధికారంగా ఉన్న రెమిడీచర్ల రైల్వే అండర్ పాస్ నిర్మాణం లోపాలను సరిచేయాలనీ కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, నూతక్కి నరసింహారావు,ఎరుపాలెం మండల అధ్యక్షులు, గరికపాటి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి నగదు బహుమతి అందజేత



**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమా అరవింద్, చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా పరిషత్ పాఠశాలల 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అతని ప్రతిభను ప్రోత్సహిస్తూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం చందర్ ,ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యార్థికి రూ 5వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమశిక్షణ సంకల్ప బలంతో విద్యార్థులు సులభంగా లక్ష్యాన్ని చేదించవచ్చన్నారు. విద్యార్థికి అభినందనలు తెలిపారు.చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న భాగం సేవ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు ,వారి సేవా నిరతికి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం రాకేష్ కి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులను, సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని కోరారు.

## 12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండలంలోని సరిహద్దు తండాలో 12 క్వింటాల రేషన్ బియ్యం పట్టుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు, పోలీసుల కథనం ప్రకారం మంగళవారం గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి మర్రిగూడెం సరిహద్దు తండా ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కారేపల్లి మండలం మేకల తండ గ్రామానికి చెందిన భూక్యా రమేష్ మరియు మాలోత్ రమేష్ లు కలిసి చుట్టుపక్కల ఏరియాలో కొన్న 28 బస్తాల రేషన్ బియ్యం ఒక చెట్టు కింద నిల్వ ఉంచారన్న విషయం విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు వెళ్లి రైడ్ చేసి పట్టుకోవడం జరిగిందని పట్టుకున్న బియ్యం సుమారు 12 క్వింటాల బియ్యం ఉంటాయని వెంటనే బియ్యం సీజ్ చేసిపై భూక్య రమేష్, మాలోత్ రమేష్ లను అదుపులో తీసుకొని, పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి ఇద్దరి పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు గార్ల ఎస్ఐ ఎన్. జీనత్ కుమార్ తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి గుణపాఠం చెప్పారు...

- **సిపిఎం రాష్ట్ర నేత పొన్నం**






**చింతకాని, కెరటం న్యూస్:** ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపికి దేశ ప్రజలు చెంప చెల్లుమనే విధంగా తగిన గుణపాఠం చెప్పారని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలలో ఈసారి 400 స్థానాలు కేవలం బిజెపికి దక్కుతాయని దేశవ్యాప్తంగా బిజెపి నాయకులు విర్రవీగారని కానీ ప్రజల మాత్రం కర్రు కాల్చి వాత పెట్టినట్లుగా గత పార్లమెంట్ స్థానాలు కూడా ఇవ్వలేదు అన్నారు. ఇండియా కూటమి గణనీయమైన స్థానాలను సాధించిందన్నారు. బిజెపి ఇతర పార్టీలపై ఆధారపడి అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ఎన్నికలలో ఇండియా కూటమి ఐక్యత బలంగా ఉండటం తో స్థానాలు కూడా పెరిగాయి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏది చెబితే అది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాటిస్తారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీల బలంగా ఉండటమే ఇందుకు కారణం అన్నారు. అయోధ్య రాముడు పేరుతో మూడవసారి అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వస్తామని బిజెపి నాయకుల కలల కన్నారని ఆ కలలు కలలగానే మిగిలిపోయాయి అని ఎద్దేవా చేశారు. మత ప్రాతిపదిక ఆధారంగా రాజకీయాలు చేయాలని బిజెపి కుట్ర పన్నుతు ఒదని విమర్శించారు. ఆ కుట్రను అయోధ్య ఉన్న ఫైజాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు కూడా తిప్పి కొట్టారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా సిపిఎం నాయకులను, కార్యకర్తలను తయారు చేసేందుకే ప్రతి సంవత్సరం రాజకీయ శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సిపిఎం అనుసరించే రాజకీయ విధానాలను కార్యకర్తలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యకర్తలకు రాజకీయ సిద్ధాంతం పట్ల అవగాహన కల్పించడం ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ విధానాలు దేశ ప్రజలకు ఉపయోగపడే విధంగా లేవన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల బలం తగ్గటం వలన బూర్జువా పార్టీలు పెట్టుబడి దారి, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయటమే పరిష్కార మార్గం అన్నారు. కార్యకర్తలు సిపిఎం రాజకీయ సిద్ధాంతం అవగాహన పెంచుకోవాలని, అప్పుడే రాజకీయ గందరగోళానికి గురికారన్నారు. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు నాయకులు వత్సవాయి జానకిరాములు, తోటకూరి వెంకట నరసయ్య, మద్దిన్ని బసవయ్య నన్నక కృష్ణమూర్తిపులి యజ్ఞ నారాయణ ఆలస్యం రవి కాటబత్తిన వీరబాబు రాచబంటి రాము వాక సీతారాం రెడ్డి దేశబైన ఉపేందర్ లింగం కోటేశ్వరరావు మడిపల్లి కిరణ్ బాబుతదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలకు ర్యాంకుల పంట

- **విద్యార్థులకు రాష్ట్రస్థాయి మార్కులు**



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈనెల 24వ తేదీ ప్రకటించిన ఇంటర్ బెటర్మెంట్ ఫలితాలలో క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించారుని విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఒక ప్రకటనలో తెలియజేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో షేక్ సానియా 462/470, షేక్ రియాజ్ 462 / 470,బైపీసీ విభాగంలో జి.భాగ్యలక్ష్మి 422/440 ,సీఈసీ విభాగంలో ఎం.గౌతమి 470/500 ఎం.శ్రావణి 444/500,ఎన్.భవాని 436/500,సిహెచ్ సౌజన్య 428/500, హెచ్ఈసి విభాగంలో ఎండి ఫరీనా 440/500 రాష్ట్రస్థాయి మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ సీహెచ్ కృష్ణారావు, ఎన్ ఎస్ ఎస్ పీ ఓ లింగారావు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజాతీర్పును గౌరవిస్తాం

- మోడీ మూడోసారి ప్రధాని అవడం భారతదేశంలోనే సంచలనం
- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన తాండ్ర వినోద రావు




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** గెలిచినా, గెలవకున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం ద్వారా నెరవేర్చేందుకు కృషి చేస్తాం అని ఖమ్మం బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన తాండ్ర వినోద రావు అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో మధిర అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బిజెపి పార్టీనే అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 సీట్లు గెలుచుకొని రికార్డు సృష్టించింది అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి జెండా పాతటం ఖాయం అన్నారు. ఖమ్మం జిల్లాలో కూడా రాబోయే కాలంలో బిజెపి పార్టీ గణనయంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి లో బిజెపి ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల్లో బిజెపి పోటీకి సిద్ధం గా ఉన్నట్లు ఆయన తెలిపారు. కేంద్రం దృష్టికి జిల్లా నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్తాం అని వాటి పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. భవిష్యత్తు కాలంలో ఖమ్మం జిల్లా పై దృష్టి పెట్టి జిల్లాలో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను బిజెపి కైవసం చేసుకో టానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారుమధిరలో పలు ట్రైలను ఆపేందుకు కేంద్ర మంత్రులతో మాట్లాడి హాల్టింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిల్లా సత్యనారాయణ, జిల్లా నాయకులు సాంబశివరావు, విజయరాజు లతోపాటు వివిధ స్థాయిలో ఉన్న బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బాధిత రైతులకు అప్పన్న హస్తం...

- 75 వేల మొక్కజొన్నల విత్తనాల పంపిణీ




**గుండాల, కెరటం న్యూస్:** గత మూడు నెలల క్రితం గుండాల మండలంలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో పదిమంది రైతుల యాసంగి మొక్కజొన్న చేనులు ప్రమాదవ శాత్తు అగ్ని కెఆవుతి కాగా సుమారు ఐదు లక్షల నష్టం వాటిని ఈ క్రమంలోనే సంఘటన స్థలాన్ని సందర్శించిన వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు నష్టపోయిన రైతులందరికీ మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా అందిస్తామని మాట ఇచ్చి మాట ప్రకారం బైయర్ కంపెనీ, సింజంట ,ర్యాలీస్, కంపెనీ కావేరి సీడ్స్ ,అడ్వాంటా కంపెనీల ఆధ్వర్యంలో మంగళవారం గుండాల గ్రామంలో పోతిరెడ్డిగూడెం గ్రామ రైతులకు అందజేశారు వీటి విలువ సుమారు 75 వేల విలువఉంటుంది ఒక్కొక్క రైతుకు ఐదు ప్యాకెట్లు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు. కార్యదర్శి పుల్లకండ0 ఉపేందర్ రావు. కోశాధికారి అనుములు వెంకటేశ్వర్లు. వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మానాల నారాయణమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ నష్టపోయిన రైతులకు చేయూతన అందించాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాగమైన రామక్క మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న రైతులకు బాసట గా నిలవడం రైతులకు మొక్కజొన్న విత్తనాలందించి అభినందనీ యం అన్నారు ఈ కార్యక్రమంలో మానాల వీరన్న. మానాల ప్రభాకర్. తమిడిశెట్టి నాగరాజు. మానాల ప్రణీత్.. తవిడిశెట్టి రాంబాబు. అయితే శ్రీశైలం. అయితే నాగ మల్లయ్య. తాటికొండ వీరన్న. అయిత పూజిత్.. విత్తన కంపెనీలు పాల్గొన్నారు.

# గార్ల రైల్వేస్టేషన్‌లో పలు రైళ్ల నిలుపుదల కోసం డిఆర్ఎమ్‌కు వినతి పత్రం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** గార్ల రైల్వే స్టేషన్ ఆదాయ వనరులు అనేకం ఉన్నందున నైజం నవాబు కాలంలో నిర్మాణం జరిగిన గార్ల రైల్వే స్టేషన్ అని ప్రయాణికుల నుంచి ఆదాయ వనరులు కూడా మెరుగ్గానే ఉన్నాయన్న దృష్టిలో ఉంచుకుని నాటి రైల్వే స్టేషన్ పేరు ప్రఖ్యాతిగాంచిన గార్ల రైల్వే స్టేషన్ లో శాతవాహన లేదా ఇంటర్ సిటీ ఎక్స్ ప్రెస్ రైల్లను ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపుదల చేయాలని, మరియు పూర్వపు ప్యాసింజర్లు ట్రైన్స్ గతం లాగానే పునరుద్ధరణ చేయాలని, గార్ల రైల్వే స్టేషన్ లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, నీటి సౌకర్యం డిస్ప్లే సౌకర్యాలు కల్పించాలని పలు రైల్వే ప్రధాన సమస్యలపై డోర్నకల్ రైల్వే డివిజన్ అధికారి భరతేష్ కుమార్ జైన్ మంగళవారం విచ్చేసిన సందర్భంగా గార్ల రైల్వే స్టేషన్ ప్రయాణికుల కమిటీ సభ్యులు మెమోరాండం అందజేశారు అలాగే గార్ల రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి సంపూర్ణంగా మరమ్మతులు చేయనందుకు వెంటనే అట్టి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి శాశ్వత మరమ్మత్తులు చేయాలని జీవంజిపల్లి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ తరఫున కందునూరి ఈశ్వర్ లింగం పానుగంటి రాధాకృష్ణ కందునూరి శ్రీనివాస్ వేషమల్ల రాజశేఖర్ బాదం రాజేష్ మహమ్మద్ అబ్దుల్ బబ్లు బన్నీ తదితరులు పాల్గొన్నారు.